# మనుషులు

## — రామా చంద్రమౌళి

చీకట్లో రైలు మెరుపులా పరుగెడుతోంది.

మూర్తి కిటికీ దగ్గర కూర్చుని చీకట్లోకి చూస్తూ చీకటిని గురించి ఆలోచిస్తున్నాడు.
అతనికి కన్నుల నిండా, గుండెల నిండా, తన భవిష్యత్తు నిండా, ఎక్కడ చూస్తే అక్కడ అంతా చీకటే కనిపిస్తోంది.

— ఇలా ఎన్ని ఇంటర్వ్యూలకని వెళ్ళి చావుదెబ్బ తిని జీవచ్ఛవంలా బ్రతుకగలడు తను. ముప్ఫై ఏళ్ళ వయసు దాకా ఈ డిగ్రీని చేతబట్టుకుని పిచ్చికుక్కలా తిరుగుతూనే వుంటే, ఇక తను నెమ్మదిగా ఊపిరి పీల్చుకునే దెప్పుడూ....మనిషిలా మనగలిగే దెప్పుడు ?

— మూర్తి ఆలోచిస్తూ కూర్చున్నాడు
లోపల కంపార్ట్‌మెంట్ నిండా కోలాహలంగా వుంది. పిల్లల ఏడ్పులు, కేకలు, అరుపులు, బిచ్చగాళ్ళ ఆక్రందనలు, ముచ్చట్లు, వాదాలు .... ఎవనికి తోచిన పని వాడు చేస్తున్నాడు. అంతా చేపల మార్కెట్టులో గొడవలా వుంది.

“ఇది ఏం విద్యావిధానమండీ.... ఛీఛీ .... చండాలం ! ఇవ్వాళ కాపీ కొట్టని విద్యార్థి లేడు. లంచం తీసుకోని ఉపాధ్యాయుడు లేడు. ఫస్ట్‌ఫారం దగ్గరినుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ దాకా పైరవీ లేకుండా ఒక్క సీట్ రాదు. స్కాలర్‌షిప్పులకు పైరవీలు పరీక్షల్లో మార్కుల కోసం పైరవీలు బడికి పోకుండానే మాచివ్రాతపరీక్షలు రాసేందుకు పైరవీలు అంతా పైరవీమయం.... దేశానికి జీవనాడిలాంటి విద్యారంగమే ఇలా అస్తవ్యస్తంగాపరిణమించి కుళ్ళిపోతూంటే ....” కంఠం గంభీరంగా మోగుతోంది. ఎవరో లెక్చర్ కొడుతున్నాడు.

ఎవరబ్బా ఈ మంత్రి కాదగ్గ మహాపురుషుడు ! మూర్తి ఆ వక్తవంక చూశాడు.
మనిషి ఏ ముప్పైఏళ్ళ వయస్సులోనో ఉన్నాడు. పై అదీ కట్టుకుని కళ్ళకు కళ్ళద్దాలతో చేతిలో బ్రీఫ్‌కేస్‌తో పెద్ద మనిషిలా. కల్చర్డ్ పర్సన్‌లా కనిపిస్తున్నాడు చుట్టూ కూర్చున్న ప్రయాణీకుల్లో చాలా మంది అతనివంక శ్రద్ధగా చూస్తూ ఆ చెప్పేదాన్ని జాగ్రత్తగా వింటున్నారు. ఇంకొందరు నిద్రలో జోగుతున్నారు.

రైలు బాణంలా దూసుకు పోతూనే ఉంది

మూర్తి మనస్సులో తన ముసలి తల్లీ, రోగపు తండ్రి గతిలేక హోటల్లో క్లీ[illegible]ర్‌గా

---

## సిగరెట్ రోలింగ్

డెన్మార్క్‌లో సిగరెట్లు చుట్టుకొని కాల్చడం (సిగరెట్ రోలింగు) బాగా అలవాటు అయిందట. ఇందుకు కారణం విదేశీ సిగరెట్లమీద చాలా దారుణంగా పన్నులు విధించబడుతున్నాయట. కాని సిగరెట్ పేపరుమీద పొగాకుమీద పన్నులు తక్కువట. అందుకని అంతా సిగరెట్ పేపరు, పొగాకు కొనుక్కొని, సిగరెట్లు చుట్టుకొని కాలుస్తున్నారట.

సేకరణ : వసంత

పని చేస్తున్న తమ్ముడూ మెధిలారు అందరూ జాలిగా, దైన్యంగా కన్నీళ్ళతో తనవంకా, తన డిగ్రీవంకా చూస్తున్నారు. తన అసమర్థతను చూచి చావలేక బ్రతుకుతూ చూపుల్లో అసహ్యంతో తనను కాల్చి వేస్తున్నారు. తనేం చేయాలి .... తనేం చేయాలి ... వున్నవన్నీ అమ్ముకుంటూ ఇలాగే ఈ ఇంటర్వ్యూలలోనే చచ్చిపోవాలా ! నో నో... తనకేదీ తోచడంలేదు. అంతా పిచ్చెక్కినట్టుగా ఉంది.

"దేశం నిర్వీర్యమైపోతోంది.... ఏ ఒక్కనిలోనూ జాతీయ భావం లేదు. ఎవని కందింది వాడు స్వాహా చేయడం వీలున్నంత దాకా చేయిచాస్తే అందేదాకా దోచుకు తినడం, నీతి, అవినీతి విచక్షణ లేదు. అంతా కరప్షన్, ఫ్రాడ్, రెడ్ టేపిజమ్, బ్లాక్ మార్కెటింగ్ - అసలు ఈ ప్రభుత్వం దేశానికి వెన్నెముక లాంటి యువతరాన్ని మెల్లమెల్లగా స్లోపాయిజన్ చేసి నాజూగ్గా అసమర్థులను చేస్తోంది. చూడండి - ఈ వ్యవస్థలో ఒక యువకునికి లేచింది మొదలు రాత్రిదాకా చుట్టూ ఈ ప్రభుత్వం కల్పించిన పరిస్థితులేమిటి.... రేడియోలో పొద్దు పొడిచింది మొదలు అర్థరాత్రి దాకా చొప్పదంటు సినిమా పాటలు, సెక్స్ సినిమాలు, ఊళ్ళనిండా బార్లు, వాడ వాడలా హోటళ్ళు, వ్యభిచార గృహాలు, శరీరాలను అమ్ముకోవడాలు ఈ వలలో యువకుడు చిక్కుకుని తేరుకోలేక మత్తులో కొట్టుకు పోతున్నాడు. ఇక జాతీయతెక్కడిది. నేషనాలిటీ ఉండెవడికి...." స్పీచ్ సాగుతోంది.

అతను చెప్పేదీ నిజమేనేమో....మూర్తి ఆలోచిస్తున్నాడు

"....అసలు నిజానికి మనందరి ముందు మాయావల వేసి ఈ నాయకులు ప్రజలను ఫూల్స్‌ను చేస్తున్నారు. నూటికి ఎనభై మంది ఆకలి కడుపులతో అలమటించే ఈ దేశంలో ఈ మంత్రులు, నాయకులు, జీవితాలెలా వున్నాయి. వాళ్ళలో ఏ ఒక్కని దర్జాకు కొదవలేదు. అందరూ బంగారు పురుగుల్లా పూలపాన్పులపై జీవితాలను వెళ్ళబుచ్చుతున్నవాళ్ళే. వాళ్ళెటు కదిలినా ఏ మీటింగ్ కెళ్ళినా బ్రహ్మాండమైన స్వాగతాలు, విందులు, వినోదాలు, చాటుగా లంచాలు, రికమెండేషన్‌లు. అలమటించే ప్రజలను కొవ్వుపట్టిన ఈ రాబందుల్లా ప్రతి

# న్యూ సిలబస్

**- గోరంట్ల మదనమోహనరావు**

'అలనాడెప్పుడో అన్నాడట శ్రీకృష్ణుడిలా.
'కర్మణ్యే వాధికారస్తే మాఫలేసు కదాచన'
(కర్మ చెయ్యటం నీవంతు, ఫలితంమాత్రం
నావంతు)
ఇవ్వాళ్టికి అతిరమంత్రం అహరహమూ
జపిస్తున్నారు
బూర్జువాలూ, భూస్వాములూ, కంట్రాక్టర్లూ,
కత్తిరాయుళ్లూ....
మతం మత్తుమందుగోలీలు మింగిన
మనుష్యులంతా
ఇదంతా మనకర్మ మనుకుంటూ
సరిపుచ్చుకుంటున్నారు
పెరుగుతున్న సప్రెషనూ, ఎదుగుతున్న
ఎకనామిక్ క్రైసిస్
ఇప్పటిప్పుడే నేర్పుతున్న అసలుసిసలు
పాఠంయిది
'కర్మ చెయ్యటం నీవంతైతే ఫలితంకూడా
నీవంతే